# రాజ్యాంగ లక్షణాలు

1. రాజ్యాంగ ప్రవేశికకు మూలం?

**జ: నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు, ఆశయాల తీర్మానం**

2. ప్రవేశిక ప్రకారం మన దేశం?

**జ: సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజా స్వామ్య, గణతంత్ర దేశం.**

3. రాజ్యాంగ మూలతత్వం, ఉపోద్ఘాతంగా దేన్ని పేర్కొంటారు?

**జ: రాజ్యాంగ ప్రవేశిక**

4. రాజ్యాంగ ప్రవేశిక ఏ అంశాలను తెలుపుతుంది?

**జ: 1) అధికారానికి మూలం**

**2) రాజకీయ స్వభావం**

**3) రాజ్యాంగ ఆశయాలు**

**4) రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తేదీ**

5. ప్రవేశిక ప్రకారం మన రాజ్యాంగ ఆశయాలు?

**జ: న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం**

6. న్యాయం అనే పదాన్ని ఎక్కడి నుంచి గ్రహించారు?

**జ: రష్యా**

7. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే పదాలను ఎక్కడి నుంచి గ్రహించారు?

**జ: ఫ్రాన్స్**

8. ప్రవేశిక ప్రకారం రాజ్యాంగం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చిన తేదీ?

**జ: 26 నవంబర్, 1949**

9. ప్రపంచశాంతి కోసం ఐక్యరాజ్యసమితిలో భారతదేశం ఎప్పుడు చేరింది?

**జ: 30 అక్టోబర్, 1945**

10. సామ్యవాద సమాజ స్థాపనకోసం 20 సూత్రాల పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

**జ: 1975**

11. గణతంత్ర అనే పదాన్ని ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?

**జ: ఫ్రాన్స్**

12. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికలో ఏ పదాలను చేర్చారు?

**జ: సామ్యవాద, లౌకిక, సమగ్రత**

13. ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి పేరుగాంచిన దేశం?

జ: **స్విట్జర్లాండ్**

14. భారత ప్రజల మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు తోడ్పడేవి?

జ: **ప్రాథమిక విధులు**

15. రాజ్యాంగంలో ప్రవేశిక అంతర్భాగం కాదని సుప్రీంకోర్టు ఏ కేసులో పేర్కొంది?

జ: **బెరుబెరి వర్సెస్ యూనియన్–1960**

16. రాజ్యాంగంలో ప్రవేశిక అంతర్భాగమని సుప్రీంకోర్టు ఏ కేసులో పేర్కొంది?

జ: **కేశవానంద భారతి వర్సెస్ కేరళ రాష్ట్రం – 1973**

17. రాజ్యాంగానికి ప్రవేశిక ఆత్మ వంటిదని పేర్కొన్నవారు?

జ: **జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా**

18. రాజ్యాంగానికి ప్రవేశిక తాళం చెవి వంటిదని పేర్కొన్నవారు?

జ: **ఎర్నెస్టు బార్కర్**

19. ప్రవేశిక మన కలలకు, ఆలోచనలకు ప్రతిరూపం అని పేర్కొన్నవారు?

జ: **కృష్ణస్వామి అయ్యర్**

20. రాజ్యాంగంలో ప్రస్తుతం ఎన్ని ప్రకరణలు, షెడ్యూళ్లు, భాగాలు ఉన్నాయి?

జ: **ప్రకరణలు–450 షెడ్యూళ్లు–12, భాగాలు –24 ఉన్నాయి.**

21. ప్రపంచంలో మొదటి లిఖిత రాజ్యాంగమేది?

జ: **అమెరికా రాజ్యాంగం**

22. ఏ తరహా ప్రభుత్వానికి లిఖిత రాజ్యాంగం తప్పనిసరి?

జ: **సమాఖ్య ప్రభుత్వం**

23. రాజ్యసభలో సీట్ల కేటాయింపు గురించి తెలిపే షెడ్యూల్?

జ: **నాలుగో షెడ్యూల్**

24. ఏడో షెడ్యూల్‌లో ఏ అంశాన్ని చర్చిం చారు?

జ: **కేంద్ర–రాష్ట్ర సంబంధాలు**

25. రాజ్యాంగ సవరణ విధానాన్ని ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?

జ: **దక్షిణాఫ్రికా**

26. రాజ్యాంగ సవరణ గురించి తెలిపే ప్రకరణేది?

జ: **368**

27. జాతీయ ప్రాముఖ్యత ఉన్న అంశాలను సవరించేందుకు ఏ రాజ్యాంగ సవరణ పద్ధతిని పాటిస్తారు?

జ: **దృఢ పద్ధతి**

28. కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు ఏ రాజ్యాంగ సవరణ పద్ధతి పాటిస్తారు?

జ: **సరళ పద్ధతి – 1/2 పార్లమెంట్ మెజార్టీ**

29. కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు పార్లమెంట్‌లో బిల్లును ఎవరు ప్రవేశపెట్టాలి?

జ: **కేంద్ర హోంమంత్రి**

30. రాజ్యాంగ సవరణ విధానం ఏ భాగంలో ఉంది?

జ: **ఇరవయ్యో భాగం (XXవ)**

31. 1951లో చేసిన మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా ఏ షెడ్యూల్‌ను చేర్చారు?

జ: **తొమ్మిదో షెడ్యూల్**

32. భారత రాజ్యాంగంలో మన ప్రభుత్వాన్ని ఏ విధంగా పేర్కొన్నారు?

జ: **రాష్ట్రాల సమ్మేళనం**

33. భారత ప్రభుత్వం ఒక 'కేంద్రీకృత సమాఖ్య' అని ఎవరు పేర్కొన్నారు?

జ: **ఐవర్ జెన్నింగ్స్**

34. భారత ప్రభుత్వం సాధారణ సమయంలో సమాఖ్య, అత్యవసర సమయంలో ఏకకేంద్ర ప్రభుత్వంగా పని చేస్తుంది అని పేర్కొన్నవారు?

జ: **బి.ఆర్.అంబేద్కర్**

35. పార్లమెంటరీ తరహా ప్రభుత్వానికి గల మరో పేరు?

జ: **బాధ్యతాయుత ప్రభుత్వం**

36. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ ప్రధాన లక్షణం?

జ: **శాసన నిర్మాణ శాఖకు కార్యనిర్వా హకశాఖ బాధ్యత వహించడం**

37. అధికార పృథఃక్కరణ (అధికార పంపిణీ) సిద్ధాంతం ఏ ప్రభుత్వ విధానంలో అమల్లో ఉంటుంది?

జ: **అధ్యక్ష తరహా విధానం**

38. పార్లమెంటరీ తరహా ప్రభుత్వం ఏ సూత్రాలతో పని చేస్తుంది?

జ: **సమష్టి బాధ్యత, వ్యక్తిగత బాధ్యత**

39. ప్రజాస్వామ్య పరిరక్షణకు బాగా తోడ్పడే ప్రభుత్వం ఏది?

జ: **పార్లమెంటరీ తరహా ప్రభుత్వం**

40. మన దేశంలో పార్లమెంటరీ విధానానికి పునాదులు వేసిన చట్టం?

జ: **1919 మాంటెంగ్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టం**

41. మన దేశంలో ఏ తరహా న్యాయవ్యవస్థ ఉంది?

జ: **స్వయం ప్రతిపత్తి ఉన్న ఏకీకృత న్యాయవ్యవస్థ**

42. ఏకీకృత న్యాయవ్యవస్థను ఎక్కడి నుంచి గ్రహించారు?

జ: **బ్రిటన్**

43. ఏ తరహా న్యాయవ్యవస్థకు న్యాయసమీక్ష అధికారం ఉంటుంది?

జ: **స్వయం ప్రతిపత్తి ఉన్న న్యాయవ్యవస్థ**

44. న్యాయసమీక్ష అంటే ఏమిటి?

జ: **శాసనాలు రాజ్యాంగబద్ధంగా ఉన్నాయో లేవోనని పరిశీలించే అధికారం**

45. ఆల్ట్రావైరస్ (Ultra Virus) అంటే ఏమిటి?

జ: **ఏదైనా శాసనాన్ని రాజ్యాంగ విరుద్ధమైందిగా ప్రకటించడం**

46. ఏ ప్రకరణ ప్రకారం కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయశాఖను వేరు చేయాలి?

జ: **ప్రకరణ-50**

47. లౌకికరాజ్యం అంటే?

జ: **అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, ఏ మతాన్నీ అధికార మతంగా స్వీకరించకుండా ఉండడం**

48. మతరహిత రాజ్యానికి ఉదాహరణ?

జ: **చైనా**

49. ఏదైనా ఒక మతాన్ని అధికార మతంగా స్వీకరిస్తే మత రాజ్యంగా పేర్కొంటారు. దీనికి ఉదాహరణలు?

జ: **పాకిస్తాన్, శ్రీలంక**

50. మన రాజ్యాంగంలో మత స్వేచ్ఛను కల్పిస్తున్న ప్రకరణేది?

జ: **ప్రకరణ-25**

51. లౌకిక రాజ్యస్థాపనకు తోడ్పడే ఉమ్మడి పౌరస్మృతిని ఏర్పాటు చేయాలని ఏ అధికరణం తెలుపుతుంది?

జ: **అధికరణం-44**

52. ప్రజాస్వామ్యానికి పునాది అయిన సార్వజనీన వయోజన ఓటు హక్కును ఏ అధికరణం ప్రకారం కల్పించారు?

జ: **అధికరణం-326**

53. ఓటింగ్ వయోపరిమితిని 21 నుంచి 18 ఏళ్లకు ఎప్పుడు తగ్గించారు?

జ: **1989లో 61వ సవరణ ద్వారా**

54. మహిళలకు ఓటు హక్కును కల్పించిన మొదటి దేశం?

జ: **న్యూజిలాండ్**

55. చట్టసభల్లో మహిళ భాగస్వామ్యం అధికంగా ఉన్న దేశం?

జ: **రువాండ**

56. ప్రస్తుత లోక్‌సభలో మహిళ సభ్యుల సంఖ్య ఎంత?

జ: **59**

57. పౌరులకు మాత్రమే వర్తించే హక్కులు?

జ: **రాజకీయ హక్కులు**

58. పౌరసత్వం గురించి తెలిపే నిబంధనలు ఏవి?

**జ: 5-11**

59. భారత పౌరసత్వ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

**జ: 1955**

60. ద్వంద్వ పౌరసత్వం ఉన్న దేశాలకు ఉదాహరణ?

**జ: స్విట్జర్లాండ్, అమెరికా**

61. ఏ కమిటీ సిఫారసు మేరకు ప్రవాస భారతీయులకు ద్వంద్వ పౌరసత్వాన్ని కల్పించారు?

**జ: ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ-1986**

62. ప్రవాస భారతీయులకు మన దేశంలో ఇచ్చే పౌరసత్వాన్ని ఏమని పిలుస్తారు?

**జ: ఎల్లోకార్డు (Yellow Card)**

63. మన దేశంలో ద్వంద్వ పౌరసత్వం ఉన్న ఏకైక రాష్ట్రం?

**జ: జమ్మూ కాశ్మీర్**

64. విదేశీయులకు కూడా వర్తించే హక్కులకు ఉదాహరణ?

**జ: అధికరణం-14, 17, 21, 23, 24**

65. ప్రాథమికంగా రాజ్యాంగం 14 అధికార భాషలను గుర్తించింది. 15వ అధికార భాషగా సింధి భాషను ఎప్పుడు గుర్తించింది?

**జ: 1967లో 21వ రాజ్యాంగ సవరణ ద్వారా**

SAKSHI

## గత గ్రూప్-2 పరీక్షలో ఈ అంశం నుంచి అడిగిన ప్రశ్నలు

**1. రాజ్యాంగ పీఠిక రాజ్యాంగంలో అంతర్భాగమని గుర్తించిన తీర్పు?**

ఎ) కేశవానంద భారతి బి) గోలక్‌నాథ్

సి) ఎస్.ఆర్.బొమ్మై డి)మినర్వామిల్స్

**2. పీఠికలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృ త్వం అనే పదాలను ఏ విప్లవం నుంచి గ్రహించారు?**

ఎ) రష్యా బి) ఫ్రెంచ్

సి) అమెరికా డి) జర్మనీ

**3. సమాజవాదం, లౌకికవాదం అనే రెండు పదాలను భారత రాజ్యాంగంలో ఏ సవరణ ద్వారా చేర్చారు?**

ఎ) 44 బి) 40 సి) 38 డి) 42

**సమాధానాలు:**

**1) ఎ, 2) బి, 3)డి**